WBCL12-1-2

# విడిచిపెట్టాస్తున్నాను! - క్రైస్తవ జీవితమును ఎందుకు జీవించలేవు- కార్యక్రమం 2

అనౌన్సర్: నేడు ద జాస్ ఆంకర్ బర్గ్ షోలో: మీరెప్పుడైనా, "నేను విడిచిపెట్టేస్తున్నాను! క్రైస్తవ జీవితమును నేను జీవించలేను" అన్నారా?

డా. ఫైనే ఏ. బార్బర్: కొన్ని రోజులు నేను లేచినప్పుడు, జాస్, నేను మీతో సత్యాన్ని ఒప్పుకుంటున్నాను, నేను క్రైస్తవుడనుగా కూడా అనుకోను. అలాంటి వాళ్లలో ఒకరుగా ఉండటానికి కూడా నేను ప్రయత్నించటంలేదు. నా ఉద్దేశము, అలాగే నేను పొద్దునే లేస్తాను. "ప్రభువా, నేను దొంగిలించలేదు, పాపపు ఆలోచనలు నాకు లేవు. నేను అబద్ధమాడలేదు, మోసగించలేదు, కాని నేను మంచమును దిగాలనుకుంటున్నాను" అన్న వృద్ధుని యొక్క మాటలను మీరు వైనే ఉంటారు.

దేవుడు నన్ను చేయమని చెప్పినది చేయగల సామర్థ్యము నాకు లేదు. నేను క్రైస్తవ జీవితాన్ని జీవించలేను. కనుక నన్ను బలపర్చడానికి, నా నుండి నీవు ఆశిస్తునట్లుగా నివసించడానికి కావలసిన బలమునిచ్చి సమర్థునిగా చేయడానికి నాలో ఒకరు నివసించాలి.

అవును, నాకొక నూతనమైన స్వభావము వచ్చింది, నేను క్రీస్తు స్వభావములో పాలివాడనయ్యాను. కాని నేనింకా శరీరమును అదుపుచేసుకోవాలి మరియు ఇదే మనకు క్రీస్తును హృదయములో అంగీకరించిన వెంటనే మొదలయ్యే నిరంతర యుద్ధము.

అనౌన్సర్: నేటి మన అతిధి సభలలో ప్రసంగీకుడు, రచయిత మరియు పాస్టరు డా. వైనే బార్బర్, చిటగాంగ్ టేనస్సీలోని వుడ్లాండ్ పార్క్ బాప్టిస్టు సంఘు కాపరి.

డా. వైనే ఏ. బార్బర్: ఆయన మనలో నివసించి మననుండి ఆశించు వాటన్నిటిలా జీవించుటకు బలపరుస్తాడు. అదే శుభవార్త. అదే సువార్తలోని అందమైన విషయము. అది రక్షణ దగ్గరే ఆగిపోదు. అది ప్రారంభము. క్రీస్తు మనలో నివసించడానికి వచ్చును. ఆయన మన నిత్య జీవము. ఆయనే మన జీవము అదే ప్రజలు అర్ధము చేసుకోవాలి. అదే రీతిగా నీవాయను అందుకున్నావు, అదే రీతిగా నీవు ప్రవర్తించు. ఆయన యందు నమ్మిక యుంచుము.

అనౌన్సర్: ఈ ప్రత్యేకమైన ద జాస్ ఆంకర్ బర్గ్ షో చూడటానికి మిమ్ముమను ఆహ్వానిస్తున్నాము.

*****

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మా కార్యక్రమానికి స్వాగతం. నేడు మీరు మాతో కలుసుకోవడము నాకెంతో సంతోషము. నేను జాస్ ఆంకర్ బర్గ్, మరియు మనయొద్ద అద్భుతమైన వ్యక్తి యున్నారు. ఆయన పేరు డా. వైనే బార్బర్. ఈయన జీవితమంతా సంఘములో ఎదిగి, క్రైస్తవ జీవితమును జీవించుటను గురించిన ప్రసంగములను విని మరియు అల్లా జీవించడానికి ప్రయత్నించి ప్రయత్నించి మరియు చివరికి ఘోరంగా విఫలమయిన వారికి సహాయము చేయడములో దిట్ట అని నా అభిప్రాయము. అంతేకాక వారు విసిగిపోయారు మరియు నిరుత్సాహపడ్డారు. నేను మీగురించే చెబుతున్నానేమో. కొందరు మా కిది సరిపోదని నిర్ణయించుకున్నారు కూడా. అవి నాకు సరిపోవు. నేను ఓడిపోయాను సరేనా. అలాంటి మీరు ఈ కార్యాక్రమాన్ని చోస్తుండటం నాకెంతో సంతోషం, ఎందుకంటే మేము మాట్లాడబోతున్న దదే. మరియు వైనే

దీనిని ఇలా ప్రారంభిద్దాము: మీరు కూడా క్రైస్తవ జీవితమును జీవించడానికి ప్రయత్నించి విసిగిపోయానని చెప్పారు. మరియు అది విప్పడానికి అలవు కాని ఒక చిక్కుముడిలా ఉన్నట్లుగా కూడా నాకు అనిపిస్తుందని మీరన్నారు. కార్యక్రమాన్ని మొదలుపెడదామా.

డా. వైనే ఏ. బార్బర్: మంచిది, మీకు తెలుసా, మీరు ఒక చిక్కుముడి ఇప్పడానికి ప్రయత్నింస్తున్నారు కాని అది రావడములేదనుకోండి ఏమౌతుంది. అదే కచ్చితముగా నా క్రైస్తవ జీవితము. మేము ఎదుగుతున్న సమయములో మా యింటిలో ఒక పదాల ఆట ఉండేది, దానిలో దాదాపు 1000 అక్షరాలుండేవి కావాలనే నేను వాటిలోని ఒక పదాన్ని దాచేసేవాడను. మంచిది, అయితే ఆట అంత అయిపోతుందన్న సమయములో ఆ అక్షరము లేకపోడవం ఎంతో విసుగుదలను కలిగిస్తుంది. నేను రక్షించబడ్డాను అనుకున్న విషయమే నా జీవితములో ఆ కోల్పోయిన మాట కనుక ఆ విషయము యొద్దనుండి నేను మొదలుపెట్టాలి. మరియు చాలా కాలము ఇతరుల అవసరాలను తీర్చడానికి మరియు సరైనదిగా పిలువబడే వాటన్నిటినీ చేయడములో వృధాచేసిన తర్వాత ఇక నేనేదీ చేయలేనని గ్రహించాను. ఆయన మీలో నివసిస్తున్నారు కనుక ఆయన సామర్థ్యానుసారముగా ప్రవర్తించుటను నేర్చుకోవడమే క్రైస్థవునియొక్క బాద్యత అని తెలుసుకోలేక పోతున్నారు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అవును, ఇది నిజంగా విసుగుకలిగించేదని భావించుకునే వారందరికిది చెబుతున్నాను. మరియు ఎంతో నవ్వును కలిగించే మీ కుమార్తెను గురించిన కథ ఒకటి ఉన్నది, మీరు మీకుమారుడు మరియు కుమార్తె. మీరు ఉదయమే వారిని స్కూల్ కు తీసుకువెళుతుంటారు అయితే ఒక ఉదయం ఏమయిందో వారికీ చెప్పండి.

డా. వైనే ఏ. బార్బర్: మంచిది, ఒక ఉదయం, స్టెఫనీ రోజూ ఆలస్య మౌతుండేది మరియు ఏది ఏమైననూ తన తలను మాత్రం చక్కగా అల్లుకోవాలామె. అందుకే తన తలను దువ్వేది డివీధి దువ్వుతూనే ఉండేది. అయితే నేను పైకి వెళ్లి చెబుతుండేవాడను, "స్టెఫనీ, ఇది వెళ్ళడానికి సమయము కేవలం 10 నిమిషాలే ఉంది." "ఐ పోయింది నాన్నా". ఇప్పుడు, స్టీవెస్ మాత్రం చేలా చురుకైనవాడు. స్టెఫనీని మాత్రం చేలా జాగ్రత్తగా దేనికి ఏమైపోతుందన్నట్లుగా చూడాలి. అందుకు నేనున్నాను, సరే అబ్బాయి నేను వెళ్లి క్రింద కారులో కూర్చుంటాను. మేమిద్దరము నిజముగా మా కుమార్తె కొరకు జాగ్రత్త తీసుకోవలసి వచ్చింది. కాని ఒక రోజు ఉదయం ఆమె ఇంటి వెనుకకు వెళ్ళింది అక్కడ నుండి ముందుకు రావడానికి ప్రయత్నించింది చివరకు అక్కడ మంచుపై పడిపోయింది. ఆమె క్రైస్తవ స్కూల్ కు వెళుతుంది కానుక వారు బట్టలన్నీ జాగ్రత్తుగా వేసుకుంటారు అయిననో పడిపోవటంతో ఆమె మొకాలుకి గాయమైంది. కాని ఇంటిలోనికి వెళ్లి మార్చుకోడానికి సమయము లేదు కనుక ఆమె కారు తెలుపు తీసుకుని కూర్చుని తలుపు గట్టిగా వేసింది. అయితే తాను కారులో కూర్చోడానికి ముందే నేను నా అబ్బాయితో అన్నాను, "స్టీఫెస్ ఈరోజు ఏదో మంచి జరుగుతుంది" కాని ఆమె కారులో కూర్చుని ఎప్పుడో ఏదో ఒకటి చెబుతున్నట్లుగానే ఏదీ చెప్పడానికి చూసింది. "నాన్నా, నీకోటి నేను చెప్పాలనుకుంటున్నాను". దానికి నేను "సరే స్టెఫనీ, ఏమిటో చెప్పు" నీవు క్రైస్తవ జీవితం జీవించలేవు.  మీరేది బోధిస్తున్నారనేది నేను పట్టించుకోను కాని నీవు క్రైస్తవ జీవితం జీవించలేవు అంది" దానికి నేను "నీ ప్రోత్సాహముకు ధన్యవాదాలు అన్నాను" నేను కూడా ఎవరినానైనా ప్రోత్సహించడానికి ప్రయత్నింస్తా. కానీ స్కూలుకు వెళుతున్న సమయములో ఆమె చెప్పింది నేయిజమే విషయము లోపల జీర్ణించుకుపోయింది. నేనున్నాను "స్టెఫనీ, నేను క్రైస్తవ జీవితమును జీవించలేనని గుర్తుచేసినందుకు వందనములు, అది నేనెప్పటికీ చేయలేనిదైనా నాలోనికి వచ్చిన క్రీస్తు నా లోనుండి చేయిస్తాడు అన్నాను".

డా. జాన్ ఆంకర్ బర్గ్: : ఇప్పుడు, స్టెఫనీ లా చెప్పే విశ్వాసులు ఎందరో ఉంటారు, వారంటారు, "అవిసె, నేనేమి చెయ్యాలో చెప్పే అనేక బోధలను నేను విన్నాను. నేను ప్రయత్నించాను కాని చేయలేక పోయాను. నేను గోరంగా ఓడిపోయాను. నేను చేయలేక పోతున్న ఆ విషయం ఏమిటి".

డా. వైనే ఏ. బార్బర్: అవును ఆ విషయం ఏమంటే క్రీస్తు మనలో ఉండుట. నన్ను బుబ్బాను మీకు పరిచయం చేయనివ్వండి. నేనతని బుబ్బా అంటాను.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మీకు చేపలు పట్టడం వేటాడటం ఇష్టం.

డా. వైనే ఏ. బార్బర్: నేనతని ఘనతగల వానిగా చేస్తున్నాను. బుబ్బా, సిలువ అతనికి చాలా దూరముగా ఉన్నప్పుడే. నా ఉద్దేశము రక్షణను సంపాదించుకొనుటకు అతడు దేనిని చేయలేడు. ఒక వ్యక్తి కృపచేత్య విశ్వాసముతో రక్షించబడును; కాని మానవుడు చేయగల ఏ పనిచేతనూ కాదు. బుబ్బా దేవుడు ఏర్పాటు చేసిన ఏ నియముకు సరిపడదగిన వాడు కాదు. మంచిది, ఒక్క సారి రక్షించబడిన తర్వాత, ఏమి జరుగుతుంది? క్రీస్తు అతనిలో నివసించడానికి వచ్చును. ఏదేమైననూ, బుబ్బా దానిని పట్టించుకోకుండా తణుకు తానుగా చేయడానికి యత్నిస్తే అతడు కేవలము బుబ్బా గానే ఉంటాడు. సిలువకు రెండువైపులా శరీరము ధర్మ శాస్త్రము యొద్ద నిలబడలేదు. మరియు ధర్మశాస్త్రమేమంటే దేవుని వ్యక్తిత్వము మనలో నివసించుటకు కావలసిన అర్హత, అయితే మనలో యెవ్వరునూ దానికి సరిపోరు. అందుకే క్రీస్తు మనలో నివసించుటకు వచ్చెను.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మీరు చెబుతున్న వాటిని దృఢపరిచే బైబిలు వచనాలు చూపించండి.

డా. వైనే ఏ. బార్బర్: రోమా 6 వీటన్నిటినీ చక్కగా వివరించే వాక్యమనుకుంటాను.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : దానిని చదవండి.

డా. వైనే ఏ. బార్బర్: దానినెలా ప్రారంభిస్తున్నాడంటే "ఆలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని పాప మందు నిలిచియుందుమా?". ఇక్కడ ఆసక్తికర విషయమేమంటే, ఆయన పాపమునకు ముందు డెఫినెట్ ఆర్టికలును ఉంచుతున్నాడు. ఇప్పుడు, దానిని వివరించనివ్వండి. ఇప్పుడు నాముందు కొన్ని కాపులను ఉంచుకున్నా ననుకోండి మరియు ఒక కప్పు తీసుకోండి అన్నాను, కాని దానికి ముందు డెఫినెట్ ఆర్టికలును ఉంచలేదు, అప్పుడు మీకు నచ్చిన ఏ కప్పునైనా తీసుకోవచ్చు. కాని దాని ముందు డెఫినెట్ ఆర్టికలును ఉంచితే, ఒక ప్రత్యేకమైన కప్పు ఉంది దానిని మాత్రమే మీరు తీసుకోవాలి. ఇది డెఫినెట్ ఆర్టికలును గురించి మనము అర్ధము చేసుకోవలసిన ఒక విషయము. ఆయన 14 వచనము వరకు "పాపముకు" ముందు డెఫినెట్ ఆర్టికలును అలానే ఉంచాడు. తర్వాత అతడు దానిని మార్చుతున్నాడు, విడిచిపెడుతున్నారు చివరికి తిరిగి వాడుతున్నాడు.

కనుక అతడు మాట్లాడుతున్నదేమిటి? మనము పాపములో ఉండమని చెబుత్తున్నాడా ఆయన. అది ఒక ప్రత్యేకమైన పాపము కాదు. ఆయన పాప వ్యామోహమును గురించి చెబుతున్నాడు, దానినే యోహాను 1 యోహానులో ఆజ్ఞాతిక్రమము అంటున్నాడు. పాపములన్నియూ ఆజ్ఞాతిక్రమములే. కనుక నాకు నేనుగా సొంతవిషయాలను చేసుకుంటునప్పుడు, నేను ఎవరి మాటను వినడములేనట్లే. ఈ క్రైస్తవ జీవితమును స్వశక్తితో జీవించాలనుకుంటున్నాను. ఇక్కడే మనం ఓడిపోతున్నాము. ఇంకా అతడనేది "కృప విస్తరింపవలెనని మన స్వశక్తితో పాప మందు నిలిచియుందుమా?" అంటూ తర్వాత చెబుతున్నాడు,

"అట్లనరాదు." ఈ మాటంటే నాకిష్టము. ఇది రోమాలో అనేకసార్లు వాడబడింది. ఇది మా అబ్బాయి "నాన్నా, నీ గోల్ఫ్ కడ్డీలను నాకివ్వవా?" అన్నట్లుంటుంది. అట్లనరాదు! నాకున్న చివరి కడ్డీలను నీవు తీసుకున్నావు మరలా వాటిని తిరిగివ్వలేదు. "పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఏలాగు దానిలో జీవించుదుము?" ఇది అసలు విషయము. మన స్వశక్తితో మనమేది చెయ్యాలనుకుంటే దానిని చేసే పాత జీవితమునకు మనము చనిపోయాము. "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?" మరియు నాల్గవ వచనంలో తిరిగి చెబుతున్నాడు, "కాబట్టి" లేఖనములలోని  ఈ "కాబట్టి" నాకెంతో ఇష్టము, ఎందుకంటె అవి అక్కడ ఎందుకున్నవి? ఆయనన్నాడు, "కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలు పొందుటకై ఆయనతోకూడ పాతిపెట్టబడితిమి".

ఇప్పుడా జీవితము, ఆ నూతన జీవితము, ఇక్కడ "నూతన" అనే దానికి రెండు మాటలు ఉన్నాయి. వాటిలో ఒక మాట నియోస్; వైనే మరొక కారును కొన్నాడు, కాని అది అతినికి కొత్తది, కాని అది కూడా కారే. కెయినోస్ అం పదము అంటే గుణాత్మకంగా, పూర్తిగా మరియు మునుపెన్నడూ చూడనటువంటిది: వైనే బయటకు వెళ్లి ఒక స్పాస్ షిప్ కొన్నాడు. అది విభిన్నమైనదిగా ఉంటుంది, ఇది నూతన జీవితమంటే. అందుకే రోమా 12లో అతడంటున్నాడు, మీకు తెలుసా, దీని గురించి ఆయన మాట్లాడుతున్నప్పుడు అంటాడు, "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడి" కనుక ఒక నూతన జీవన విధానమున్నది. కాని ముఖ్యమైన విషయమేమంటే ఆ నూతన

జీవితము క్రీస్తు నీలో నివసించుట. గలతీ పత్రికలో కూడా దీనిని మనం గమనిస్తాము, మీరక్కడికి వెళ్లనున్నారా.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : అవును, మీరిప్పుడు చెప్పిన దానిగురించే రెండు ప్రశ్నలు. మొదటిది, క్రీస్తులో నీవు మరణించావని చెప్పడములోని అర్థమేమిటని ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారు. అదెప్పుడు జరిగింది? అదెలా జరిగింది? నీటిలో మునిగి బాప్తిస్మము తీసుకొనుటనే దాని గురించి అతడు మాట్లాడుతున్నాడా లేక మరొక దానిని దేనినైనా చెబుతున్నాడా?

డా. వైనే ఏ. బార్బర్: మంచిది, మొదటిది, క్రీస్తును నీవు అంగీకరించిన క్షణమే చనిపోవుట జరుగుతుంది. నీవు పాత జీవిత విధానమునకు నీవు మరణించావు. మరియు మానమొక నూతన జీవితములోనికి ప్రవేశించాము.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మనది తెలియక పోయినప్పటికినా?

డా. వైనే ఏ. బార్బర్: మనది తెలియక పోయినప్పటికినీ. ఇప్పుడు ముఖ్యవిషయమేమంటే దేవుని వాక్యములోనుండి దానిని అర్థము చేసుకోడానికి మన మనస్సులను నూతన పరుచుకోవాలి. కాని ఆ సత్యమును అర్థముచేసు కున్నప్పుడు క్రీస్తు మనలో నివసించడమనేది మనకు అర్థమవుతుంది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : కనుక దేవుడు మనతో చెబుతున్నాడు, క్రీస్తును మనము అంగీకరించినప్పుడు, తెలియనిది ఏదో నీలో జరిగింది.

డా. వైనే ఏ. బార్బర్: అది నిజమే, మీరొక అదు నూతన సృష్టి

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును, ఇప్పుడా విషయాన్ని నేను ఇష్టపడుతున్నాను, అది అంతకుముందు నడిపిన కారులాంటిది కాదు అది స్పెస్ షిప్. అదు నూతన మైనదానిని మీరు తెచ్చుకున్నారు. కాని ప్రజలంటున్నది, "వైనే, దేవుడు నన్ను క్రీస్తులో పూర్తిగా నూతన వ్యక్తిగా చేసినప్పుడు, దానిని నేనెందుకు అనుభవించడము లేదు?"

**డా. వైనే ఏ. బార్బర్:** మంచిది, అదే అసలు సమస్యని నా ఉద్దేశము. మన శరీరముయొక్క మోసమును మనము అర్ధము చేసుకోము. మనము మన లోక మనస్తత్వమును క్రైస్తవ జీవితములోకి కూడా తీసుకువస్తుంటాము. నేను కాలేజీలో బాల ఆట ఆడాను, మరియు లాకరు గదిలో గోడపై అనేకులు చేసిన సంతకాలు చూసాను, "మన ప్రయాణము కష్టముగా ఉన్నప్పుడు, కష్టములు ప్రయాణమును కొనసాగులా చేస్తాయి". బార్బర్ కొంచం ముందుకు వెళ్ళండి, "నేను వెళ్ళలేను". "మరొక 10 చెక్కర్లు వేయండి". నా ఉద్దేశము, పూర్తి చేయండి. మీరడి చేయగలరు. మనమా మనస్తత్వమును లాగి మన క్రైస్తవ జీవితములో దేవుడు ఆశిస్తున్నా దానిని ఏదో ఒక రీతిలో పూర్తిచేయగలమని అనుకుంటుంటాము. మరియు ఇక్కడే మనము పడిపోతుంటాము. నా మంచి పనులను గురించయితే నేను ఆయన సామర్ధ్యముపై కాక నా సామర్ధ్యముపైనే ఆధారపడుతున్నాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది, మరి బాప్తీస్మము. మనము భౌతిక క్రియను గురించి మాట్లాడుతున్నామా లేక జరిగిన దానికి ఒక ఉదాహరణగా మాట్లాడుతున్నామా?

**డా. వైనే ఏ. బార్బర్:** లేదు, ఇది జరిగినదానికి ఒక ఉదాహరణ మాత్రమే. ఇక్కడ నాచేతిలో ఒక గిన్నెలో రంగు ఉంది - యెర్ర రంగు; ఈ గిన్నె తేటగా ఉంది- మరియు నేనొక తెల్లటి బట్ట తీసుకుని ఆ యెర్ర రంగులో

ముంచితే దానిని నేను దీనిలో బాప్తీస్మమిచ్చాను. నా స్నేహితులతో అనేకులు కాదు కాదు కాదు అంటారు. దీనర్ధం గుర్తించబడటము. మంచిది, అవును, కాని లోకరీతిగా గ్రీకులో, ఈ మాట ఒక వ్యక్తి పూర్తిగా మునిగినప్పుడు ఉపయోగించబడుతుంది, కనుక దీనిలో ఆ అర్ధముకూడా దాగిఉంది. కాని మీరు దానిలో దీనిలో ముంచినప్పుడు, దానిలో ముంచినప్పుడు, ఆ యెర్ర రంగులో, ఆ బట్టకు ఏదో ఒకటి జరిగింది. అది ఇక తెల్ల బట్ట కాదు. అది రంగులో ముంచబడుట కాదు, రంగు బట్టలోనికి చేరింది. మరియు రక్షణ సమయములో జరిగిన సంగతి అదే. మనము క్రీస్తుతో సమాధిచేయబడి నూతన జీవిత విధానములో నడవటానికి లేపబడియున్నాము. మరియు ఆయన సిలువలో మరణించినప్పుడు మనమాయణతో మరణించాము. మరియు అది కచ్చితముగా మనమాయన ముందు మోకరించి మన హృదయములోనికి ఆహ్వానించిన నిముషములోనే జరిగిపోతుంది. మనము అదు నూతన వ్యక్తిగా మార్చబడతాము.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : మంచిది, మనమిప్పుడు ఒక విరామం తీసుకోనున్నాము. ఇది మంచి విషయము మరియు ఇదే దేవుని వాక్యము చెబుతున్నది, అయిననూ దానిని అర్ధము చేసుకోడానికి మరియు పూర్తిగా విశ్వసించడానికి మరియు గ్రహించడానికి మనకు ప్రజలకు చాలా కష్టమౌతుంది. కనుక మనము తిరిగి వచ్చినతరువాత నేనొక ప్రశ్న అడగనున్నాను: ఇదంతా సత్యమా, నాకెందుకంత కష్టమౌతుంది? శరీరమని బైబిలు చెబుతున్న దాని అర్ధమేమిటి? మీరు దానిని నిర్వచించి వచనాలలో చూపించాలని అడుగుతున్నాను, ఎందుకంటే మనుమడి కల్పిస్తున్నామని వారనవచ్చు. కాని ఇది దేవుడు చెబుతున్నాడని వారికి దేవుని వాక్యములోనుండి చూపించమని అడుగుతున్నాను. మరియు ఇక్కడి ప్రతిదానికి ముఖ్య విషయమిది. ప్రాయులారా, చూస్తూనే ఉండండి, మీకిదెంతో నచ్చుతుంది, వెంటనే వచ్చేస్తాము.

*****

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మంచిది, మేము తిరిగి వచ్చాము. మరియు ప్రియులారా మనమీ సమస్య గురించి చర్చిస్తున్నాము. మీరు క్రైస్తవులై ప్రభువైన యేసు క్రేస్తును రక్షకునిగా అంగీకరించినప్పుడు ఆయన నీ జీవితములోనికి వస్తాడు. కాని క్రైస్తవ జీవితమును జీవించడానికి నీకెందుకు విసుగుగా అనిపిస్తుంది. దేవుడు జరిగినదని చెప్పినది ఏమిటి, ఎందుకు మీరు విసుగుచెందుతున్నారు పోరాటాలు దేనికి మరియు దేవుడు వాగ్ధానము చేసిన విఆజ్యము ఏమిటనేవి? చర్చించుకుంటున్నాము. సరే మనమెక్కడికి ఎలా చేరుకుంటాము.? చాలా ఆచరణాత్మక విషయాలు. కనుక వైనే చెబుతున్నవాటిని జాగ్రత్తగా గమనించండి. వైనే, మరలా ప్రారంభించండి. క్రైస్తవ జీవితమును జీవించుట మనకెందుకు కష్టము?

డా. వైనే ఏ. బార్బర్: సరే, మంచిది, మనము 5 వచనంతో మొదలుపెడదాము. మనము రోమా 6 చదువుతున్నాము. మనము 4 వచనాలు ముగించాము ఇప్పుడు 5 వచనం, "మరియు ఆయన మరణముయొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైన యెడల, ఆయన పునరుత్థా నముయొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగల వారమై యుందుము." నాకు దీనిలో ఇష్టమైన పదము "ఐక్యము" ఇది అన్నిటినీ కలిగియున్న పదము. అయితే దీనిని నిర్వచించాడానికి అనుకూలంగా గ్రీకులో అనేక ముందుమాటలు ఉపయోగించబడినవి. మరియు మరొక మాట "తో", గ్రీకులో "తో" కు అనేకమైన పదాలు ఉన్నవి.

డా. వైనే ఏ. బార్బర్: మన తెలుగులో తో నాకే పదము కానీ వారికి రెండు మాటలున్నవి. సస్ అనే మాట, మరియు మెటా అనే మాట, మెటా అంటే సంబంధముకు చెందిన తో. సస్ అంటే సన్నిహిత సంబంధముకు చేనిదినా తో, అనగా ఇది విడదీయరాని. మరియు వీటి మధ్య తేడాను తెలుసుకోవడము చాలా ముఖ్యమైనది.

ఇది దాదాపుగా ఎలాంటిదంటే, నాకు బిస్కెట్లంటే ఇష్టము. నాకు బిస్కెట్లంటే చాలా ఇష్టము. నేను అదుపుచేసుకోలేను. మనము చాలా సంవత్సరాలుగా తూర్పున నివసిస్తున్నాము అల్బుకర్కుక్కులో తొమ్మిది సంవత్సరాలున్నాము, అక్కడివారికి టోర్టిల్లా ఉన్నవి. ఇప్పుడు, అవి మంచివారే. అవి నిజంగా మంచివే, కాని పాత దక్షిణ కేతేడ్ బిస్కట్లవంటివి కాదు.

ఇపుడు, ఇప్పుడు మనము కొన్ని బిస్కెట్లు చేస్తున్నా మానుకోండి, మనదగ్గర ఒక గిన్నె ఉంది. మనమా గిన్నెలో అన్ని వస్తువులను ఉంచుతాము. అల్లాంటప్పుడు అక్కడ గ్రీకులో ఇప్పుడు మనము చెప్పిన "తో" అనే మాటకు కావలసిన ఏ మాటను ఉపయోగించాలి? అక్కడ ఖచ్చితంగా మెటా వాడాలి, ఎందుకంటె మీరు దానిని చేయగలరు; మీరేది చేస్తున్నారో మీకు నిజముగా తెలిసియుంటే మీరు చేసుకుంటూ వెళ్లిపోవచ్చు. కొందరంటారు మీరు దానికి కొవ్వును  కలుపుతారు అందుకే అది పూర్తయిన తర్వాత దాని ఆకారం అలా ఉంటుందంటారు. కానీ మీరు వాటన్నిటినీ కలిపికలిపి పెద్ద కేతడే బిస్కెట్ ఆకారంలో ఉంచుతారు. నేనేమి చెబుతున్నానో మీకర్ధమయిందా, ఒక పెద్ద బిస్కెట్, దానినక్కడ విడిచిపెడదాము, ఒకచిన్న ఆట బొమ్మ కాదు, కాని పెద్ద బిస్కెట్. మరియు ఇప్పుడు మీరు దానిని ఓవెనులో ఉంచి వండుతారు. దానిని బయటకు తీస్తారు. ఆ వస్తువులన్నీ కలిసి యున్నవా? ఓహ్, అవును! కాని మీరు గ్రీకు వారైతే, అప్పుడు మీరు ఆ ముందు మాటను మార్చాలి. అవి ఒకదానితో ఒకటి మాత్రమే లేవిప్పుడు అవి వాకా దానిలో ఒకటిగా అయిపోయినవి. కనుక పౌలు ఇక్కడ చెబుతున్నది, నా బుబ్బా భాషలో మనము యేసుకొరకు బిస్కెట్ల వంటివారమంటాను. యేసు స్వయముగా మన జీవితములలోనికి వండుకున్నాడు.

ఇప్పుడు, అసలైన సమస్య 6 వచనంలో  మొదలౌతుంది. "యెరుగుదుము" అనగా అనుభవపూర్వకముగా తెలుసుకొనుట. మనము చాలా త్వరగా గ్రహించనున్నాము "పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన

స్వభావము ఆయనతోకూడ సిలువవేయ బడెనని" - ఆయన శరీరాన్ని పిలిచే విధానము ఆసక్తికరంగా ఉందికదా, మన శరీరములు, పాప శరీరములు - "ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు". ఇది ఆసక్తికరమైన తర్జుమా. కొందరు నశించబడుట అంటారు. మంచిది, అవును మరియు కాదు. అక్కడి పదము కాటర్జియో - కాటా, వదిలివేయుట, అర్జియో, చలనములేకుండా, నిచ్చెదన స్థితిలో ఉంచివేయుట.

మేము ఎదుగుతున్న సమయములో నా ఉద్దేశము ప్రకారము మా యొద్ద అందరికన్నా చెందాలమైన కారులు రెండు ఉండేవి. అది ఎడ్సెల్ కాదు అది చాలా భయంకరం, కాని అది స్టుడ్ బేకర్ వి, మీకు స్టుడ్ బేకర్ గుర్తుందా? అవి చూడటానికి బులెట్లా ఉండేవి. నా ఉద్దేశము, అదెలా ఉండేవంటి ఏది ముందో ఏది వెనుకో తెలిసేది కాదు. అయితే మా నాన్న గారికి మరొక దారిలేదు ఎందుకంటె మావద్ద కావలసినంత సొమ్ము లేదు, కనుక ఉన్నంతలోనే వచ్చింది తీసుకోవాలి. అయితే యవ్వనుడుగా నేననుకునే వాడిని, "నాన్నా, పసుపు స్టుడ్ బేకర్ కొనవద్దు", ఎందుకంటే నడపడానికి దారి సరిగా లేదు మరియు దానిని పెట్టడానికి స్థలంకూడా మాకు లేదు. "వద్దు, వద్దు, వద్దు, నాన్నా, ఇంటికి కొద్ది దూరంగా ఆపివుంచాడు. అక్కడికి మేము నడుచుకుంటూ వెళ్ళేవాళ్ళం. మాకది ఉందన్న విషయము ఎవ్వరికి తెలియకూడదనుకున్నాము".

మంచిది, ఒకరోజు దానిలో కూర్చుని అన్నాను, మీకు తెలుసా, "దీనిని నడపడం నేను నేర్చుకోనున్నాను". ఆకాలంలో, మీకు తెలిసినట్లుగా, గేరులు దానతాత అదే మార్చుకోవడం లేదు. మీరు అయితే నిటారుగా గేరులు మార్చాలి లేక సైకిలులా తొక్కుకోవాలి. కనుక దానిలో కూర్చున్నాను, దానిని ప్రారంభించడానికి యత్నించాను. మీకు కూడా అలా నడిపిన అనుభవం ఉంటె, మనందరం నడిపే యుంటాము, దానిని నూట్రాల్లో పెట్టడం మర్చిపోవడం దానిని గేరులోనే వదిలేసి క్లాట్చును సరిగా పెట్టుకోక పోవడము, అలా ఉంచి ప్రారంభించడానికి

యత్నిస్తే వెంటనే అది ముందుకు దూకుతుంది. మరియు, మీకు తెలుసా, నేననుకుంటున్నాను, ఒహ దేవా. ఇలా చివరికి క్లాట్చును సరిగా వదలటం తర్వాత జీరును మార్చడం నేర్చుకుని కారును 20 మీటర్ల వరకు నడిపించాను. దానికంటే ముందుకు వేళ్ళ లేదు ఎందుకంటె మా యింటి వెనుక అంతే స్థలం ఉంది దానికి మించి వెళితే నేను పడిపోతాను. కనుక నేను 20 మీటర్లు మందికి, తర్వాత 20 మీటర్లు వెనక్కి, ముందుకి. వెనక్కి వెళ్లాను. నిజాము చెప్పాలంటే, నాకు 17 ఏండ్ల వయసులో డ్రైవింగ్ లాసెన్స్ వచ్చేప్పటికి నేను 20 వేళా మైళ్ళు 20 మీటర్లు ముందుకు మరియు 20 మీటర్లు వెనక్కి నడిపించాననుకుంటాను.

కాని నన్ను ఆకర్షించిన అంశమేమంటే, నేను దానిని న్యూట్రల్లో ఉంచి మరియు క్లాట్చును గనుక పట్టుకుని ఏక్సిలేటరును తొక్కుతుంటే అది ఎంతగానో గర్జించినట్టి శబ్దము చేస్తుంది. ఏదేమైనా, కారుపై మాత్రం దాని ప్రభావం ఉండదు, ఎందుకంటే నేను క్లాట్చు ద్వారా అదుపుచేయబడుతున్నాను. మరియు క్రీస్తు మన జీవితములోనికి వస్తే ఆయన పాపమును శక్తిలేనిదానిగా చేసి దానికి మనపై అధికారము లేనట్లుగా చేసేవిధముగా మన జీవితములోనికి ఆయన వస్తాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : అవును, మీకిదివరకే చెప్పిన కథను చూస్తే, వేటాడటం, చేపలు ఇలాంటివి మీకిష్టమని చెప్పారు, మీరు మీ పుంటిని నిజంగా వేగముగా ప్రవహిస్తున్న నదిలో నడుపుకుంటూ వెళుతున్నారు అప్పుడు ఏం జరిగిందో చెప్పండి.

**డా. వైనే ఏ. బార్బర్:** మంచిది, నది ప్రవాహము నన్ను లోపలి లాగివేసినది, నేనిక దానిని తప్పించుకోలేక పోయాను. నది వేగము చాలా బలంగా ఉంది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : పుంటిని తిరగవేశారు మీరు.

డా. వైనే ఏ. బార్బర్: పుంటిని తిరగవేశారు. నిజానికి, దేవుని కృపచేతనే నేను దానినుండి తప్పించుకో గలిగాను, కాని నది వేగము నన్ను లాగివేస్తున్నదని గ్రహించాను. ఆ వేగముకు వ్యతిరేకంగా నేనేదీ చేయలేను. నేనప్పుడు అస్సలు నదిలోకి దిగియుండకూడదు, అది వరదవంటి సమయము, అప్పుడు వెళ్ళడము సరైన నిరయము కాదెంతమాత్రము. కాని చివరికి నేను పట్టుకోడానికి అనువుగా ఒక కొమ్మదొరికింది దానిని పట్టుకుని ఒడ్డుకు చేరుకున్నాను. మరియు నేను చేయగలను అనుకున్నప్పుడు జరిగే విషయము  కూడా ఇలానే ఉంటుంది. మనము శరీరముయొక్క వేగములోనికి చిక్కుకుపోతాము మరియు శరీరము మనలను లోనికి లాగివేస్తుంది మరియు అంతము లేనంతగా విసిగిస్తుంది. ఉదాహరణకు, "మంచిది, నేనది నమ్మను వైనే, మీరు చేయగలరని నాకు నమ్మకముంది" అనేవారు కొందరున్నారు, అవునా? క్రీస్తు సంఘమును ప్రేమించినట్లుగా మీరును మీ భార్యలను ప్రేమించుడని దేవుడు చెప్పాడు. వ్యతిరేకులెవరైనా ఉన్నారా? నేను నా చేతిని పైకెత్తను. ఆయన మననుండి ఆశించేదంతా జరిగించగలవారినిగా చేయడానికి ఆయన మనలో నివసించును. అదే శుభవార్త. అదే సువార్తలోని అందమైన విషయం. ఇది రక్షణతోనే ఆగిపోదు. అక్కడ మొదలౌతుంది. క్రీస్తు మనలో నివసించుటకు వచ్చును. ఆయన మన నిత్యా జీవము. ఆయన మన జీవము, మరియు దీనినే ప్రజలు అర్ధము చేసుకోవాలి. ఆయనను నీవు అంగీకరించిన విధముగానే ఆయనలా నీవు నడువుము. ఆయనయందే నమ్మిక యుంచుము గాని శరీరముపై నమ్మిక యుంచవద్దు, ఎందుకంటే అది నిన్ను క్రిందికి లాగేస్తుంది; అక్కడనుండి నిజమైన నాశనము మొదలౌతుంది.

డా. జాస్ ఆంకర్ బర్గ్:     : ఆ వచనములోని రెండవ భాగమేమిటి?

డా. పైనే ఏ. బార్బర్: మంచిది, ఆయనంటాడు, "మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు" ఇదే అసలైన సమస్య. మనము బానిసలం, మనము ఎంచుకొనుట వలన కాదు కాని ప్రారంభమునుండి వచ్చిన దానివలన. క్రీస్తును అంగీకరిన్పడానికి మనము ఒప్పుకోనని సమయములోనే మనము పాపమునకు దాసులమవుతున్నాము. స్వార్థం మధ్యలో వస్తుంది. పాపములోని మధ్య అక్షరము నాకా విషయాన్ని తెలియజేస్తుంది. అదేమిటంటే "నేను"; గర్వమనే మాటలోని మధ్య అక్షరము నేను. నేనెప్పుడైతే మధ్యలోకి వస్తానో వెంటనే నా అంతట నేను దానిని పాడుచేసుకుంటాను.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : పైనే, మనము రక్షించబడినప్పుడే క్రీస్తు మనలను న్యూట్రల్ స్థితిలోకి ఉంచుతాడా మాకు కొద్దిగా వివరించండి. లేకుంటే మనము ఆకాంక్షలతో మన కోరికలతో మరియు మన ఆశయాలతో ముందుకు వెళ్లిపోతూనే ఉంటాము కదా. వాటిపైన మనకు అధికారము లేదు. కాని ఆయన మనలను న్యూట్రల్ స్థితిలో ఉంచాడు గనుక ఇప్పుడు మనము ఎంచుకోగలము. ఆయన మనలను నదిలోనుండి వెలుపలి తీయును. నది ఇంకా గర్జిస్తూనే ఉంది. మనము తిరిగి అడుగుపెడితే, అంతే, తిరిగి పడిపోతాము. దీని గురించి ఇంకొంచం వివరించండి.

డా. పైనే ఏ. బార్బర్: సరే, మీకు తెలుసా, పౌలుగారు గలతీ 5:16 లో మనము అర్థము చేసుకొనులా వ్రాసాడనుకుంటాను. "నేను చెప్పునదేమనగా" ఆయన వారితో వ్యక్తిగతముగా చెబుతున్నాడు, "ఆత్మానుసారముగా నడుచు కొనుడి," ఇప్పుడు, అది ఎంపిక, ఆ ఎంపికను మనము తీసుకోవాలి. "అనుసారముగా" అనగా "దాని ప్రకారముగా". ఆత్మ వాక్యానుసారముగా ప్రవర్తిస్తుంది. కనుక మనము క్రీస్తుకు సమర్పించుకోడానికి ఇష్టపడినప్పుడు, ఆయన వాక్యానికి లోబడినప్పుడు, ఆత్మానుసారం నడుస్తాము.

ఆయనంటాడు, "అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు". ఓహ్ ఓహ్! మనకింకా శరీరేచ్ఛయు ఉన్నాయి. ఆయన విశ్వాసులతో మాట్లాడుతున్నాడు, నశించిన వారితో మాట్లాడటంలేదు. తర్వాత అంటున్నాడు, "శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షిం చును. ఇవి యొకదానికొకటి వ్యతిరేక ముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయచుందురు". ఇదంతా వర్తమాన కాలంలో ఉన్నది. "మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయచుందురు". మరొక మాటలో అది చిట్టా చివరి దారి. నా జీవితములో క్రీస్తుకు బదులుగా పైనే ను ఎంచుకుంటే, ఆయన నన్నేది చేయమని చెబితే, దానిని చేయ సమర్థము నిస్తాడు. అయితే సమస్యేమంటే, శరీరేచ్ఛలు ఎంత మోసకరమైనవో అనేకులు గుర్తించడము లేదని నేననుకొనుచున్నాను.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : వీటిని గురించి ఇంకా వచ్చేవారంలో చర్చించనున్నాము. అయిననూ ప్రాధమిక అంశముతో ప్రారంభించాలని అనుకుంటున్నాను. "నేనెన్నో పాపములు చేసాను. ఇదిప్పుడు సాధ్యమౌతుందని అనుకోను" అని అనేక క్రైస్తవులు చెబుతుంటారు. కాని వారు నిజంగా క్రీస్తునందు విశ్వాసముంచారా, సరే. వారిలా జీవించడము లేదు కనుక అపరాధభావంతో ఉంది విసిగిపోయినవారిలా ఉంటారు. నీవు అలాంటివారితో, చూడు నీకు ఎక్కువ ఆకాంక్ష ఇమ్మని దేవుని అడగటంతో ప్రారంభించని నిజముగా వారిని ప్రోత్సహించు. ఆ ప్రత్యేక అంశముపై వాక్యమును తెరువుమని దేవుని అడుగుము, మరియు నీలో మార్పును ప్రారంభించులాగున ప్రార్ధించు. మా ప్రసంగాంశమంతా మనకు మానముగా దేనినీ మార్చలేము. దీనిని క్రీస్తుమాత్రమే చేయగలుగునట్టిది. ఆయన ఇప్పుడిక్కడ ఉన్నాడు కాని మనమాయనను అడగాలి.

డా. పైనే ఏ. బార్బర్: అది నిజమే.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మీరింకా ఏమి చెబుతారు?

**డా. వైనే ఏ. బార్బర్:** మంచిది, అది అంతా చక్కడా వివరించా బడింది కాని. ఇక్కడ చూస్తే, నేనేది చేయలేనో దానిని అర్ధముచేసుకోడానికి సిద్ధపడకపోతే అక్కడే నా జీవితమును పాడు చేసుకుంటాను. మరియు అనేక విషయాలను నేను చేసుకోగలననుకుంటాము, మరియు అక్కడే దేవుడు అతి త్వరగా నాకు చూపించాడు. ఆరాధన సమయములో చక్కగా దేవుని వాక్యమును బోధించిన తర్వాత ఇంటికి కారు నడిపించుకుంటే వెళుతుంటే అప్పుడే ఎవరో దారి మధ్యలో అతనిపైగా నా కారును పోనిచ్చెనంతగా నా కారుకు ఎవరో మధ్యలో అడ్డము వస్తే. నా ఉద్దేశము, నడపడం ఎక్కడ నేర్చుకుంర్య, డ్రైవింగ్ లైసెన్స్ మిగిలిన వాణ్ణి ఎక్కడ తెచ్చుకుంటారు? మరియు నేను వారిని వెంబడిస్తూ వారి వెనుకే వెళ్ళిపోతున్నాను. మరియు నేననుకుంటాను, "ఒక్క నిమిషం ఆగండి, అదెక్కడినుండి వచ్చింది?" క్రేస్తుంబు గురించి కాక మనలను గురించి ఆలోచించునట్లుగా చేయడానికి శరీరము ఎంత మోసముగా ప్రవర్తించింది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : సరే మంచిది, వచ్చే వారం, ప్రియులారా, ఈ అంశమును మీరు వాడుకోవడము లేదు. మన అంశమేమంటే, "మన శరీరము పాపమును బానిసై పోయింది". మన శరీరము పాపానికి బానిసైపోయింది, కాని క్రీస్తు విజయానికి మార్గమును చూపించాడు. ఆయనే మన విజయము. బైబిలు చెబుతున్న దానిని ఎలా అనుకరించుకోవాలో మనకు తెలియదు. అయితే బైబిలు ఈ అంశముపై ఏమి చెబుతున్నదో వైనే గారు వివరిస్తారు. కనుక నన్నిడి అడగనివ్వండి: మీ క్రైస్తవ జీవితముగా సంతృప్తిగా ఉన్నారా, లేక అక్కడ ఉండకూడని వైషయాలను నీకు తెలిసిన విషయాలను తీసివేసుకోడానికి మీరు ప్రయత్నించారు ప్రయత్నించారు ప్రయత్నించారు కాని చివరికి విజయము పొందలేకపోయారు, క్రైస్తవుడు

**జీవించవలసిన జీవితం మీరు జీవించలేదు ఇక విడిచిపెట్టేద్దాము అనుకుంటున్నారా? వచ్చేవారం, ఈ క్రాయక్రమం తప్పిపోకుండా చోడండి. దేవుని వాక్యంలో క్రీస్తు ఏమిచెప్పాడో మేము చెప్పనైయున్నాము. తప్పక కలుసుకోండి.**

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాస్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**